RNI NO.TELTEL/2022/83842

PRABHATA GAMANAM

# ప్రభాత గమనం

తెలుగు దినపత్రిక

జర్నలిస్టుగా....ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలనుకుంటున్నారా ?

విలువలతో కూడిన జర్నలిస్టుగా... ఆత్మగౌరవంతో పాత్రికేయుడుగా సాగాలనుకుంటున్నారా...

ప్రభాత గమనం తెలుగు దినపత్రిక మీకు ఆహ్వానం పలుకుతుంది. ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన విలేకరులు వెంటనే సంప్రదించండి.

ఫోన్ : 7780470374

వరంగల్ | సంచిక 280 | సంపుటి 4 | శనివారం | 11-07-2026 | పేజీలు 4 | వెల 3/-


## భార్యను హత్య చేసిన భర్త

- తెనాలి సమీప అలంకుదురులో ఘటన
- అక్రమ సంబంధం అనుమానంతోనే దారుణం
- హత్య అనంతరం పోలీసుల ముందు లొంగిపోయిన నిందితుడు

గుంటూరు జిల్లా తెనాలి సమీపంలోని అలంకుదురు గ్రామంలో కుటుంబ కలహాలు విషాదానికి దారితీశాయి. భార్యపై అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో భర్త కత్తితో దాడి చేసి హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. హత్య అనంతరం నిందితుడు ఇంటికి తాళం వేసి, ఉపయోగించిన కత్తితో సహా నేరుగా తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి లొంగిపోవడం సంచలనంగా మారింది. ఈ ఘటనతో ఇద్దరు చిన్నారులు తల్లిని కోల్పోగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



3




2

### కేసముద్రంలో ఇసుక

# గూడు పుఠానీ..

- తెరవెనుక సాగుతోంది వ్యాపారమా? చీకటి సామ్రాజ్యమా..?
- మండల కేంద్రంలో నిత్యం చర్చనీయాంశంగా మారిన 'ఇసుక' దందా!
- కేవలం ఇసుక దోపిడీయేనా... లేక దానికి అదనంగా మరేదైనా నడుస్తోందా..?
- ప్రజల్లో వెల్లువెత్తుతున్న అంతుచిక్కని ప్రశ్నలు?
- గుసగుసల వెనుక అసలు నిజాలేమిటి?

కేసముద్రం మండలంలో అక్రమ ఇసుక రవాణాపై రోజురోజుకూ అనుమానాలు, ఆరోపణలు పెరుగుతున్నాయి. రాత్రి వేళల్లో భారీ వాహనాల రాకపోకలు, ఇసుక తరలింపుపై స్థానికుల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై సంబంధిత శాఖలు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని ప్రజలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ముఖ్యంగా అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున వరకు సంచరించే వాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వాటి అనుమతులు, లోడ్లు, రవాణా విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుతున్నారు. ఈ వ్యవహారంపై వస్తున్న ఆరోపణలతో కేసముద్రంలో ఇసుక రవాణా అంశం ప్రస్తుతం ప్రధాన చర్చనీయాంశంగా మారింది. అధికారులు పారదర్శకంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

—హైదరాబాద్ స్టేట్ బ్యూరో, ప్రభాత గమనం

### బాధితులకు భరోసా కల్పించడమే లక్ష్యం

- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- పాఠశాల స్థాయిలోనే పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలి
- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

— వివరాలు 4వ పేజీలో



## నటుడు శోభన్‌బాబు సతీమణి కన్నుమూత

- వృద్ధాప్య సమస్యలతో చెన్నైలో చికిత్స పొందుతూ తుది శ్వాస
- సినీ ప్రముఖులు, అభిమానుల సంతాపం

— వివరాలు 3వ పేజీలో

తెలుగు సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. దివంగత నటుడు శోభన్ బాబు సతీమణి శాంతకుమారి గురువారం రాత్రి చెన్నైలో కన్నుమూశారు. కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

### ఒవైసీ విద్యాసంస్థల భవనంపై

## హైకోర్టు ఆగ్రహం


- భవనం ఎఫ్ టీఎల్ లో లేదన్న ప్రభుత్వ నివేదికపై అసంతృప్తి
- "తమకు నచ్చిన వారి నిర్మాణాలను కూల్చడంలేదా?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన న్యాయస్థానం
- స్టేటస్ కో ఉత్తర్వులు ఎత్తివేసిన హైకోర్టు

2

హైదరాబాద్, జూలై 10 (ప్రభాత గమనం):

హైదరాబాద్‌లోని సల్కం చెరువు పరిధిలో ఉన్న ఫాతిమా ఒవైసీ విద్యాసంస్థల భవనాలకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. రెవెన్యూ, నీటి పారుదల శాఖలు సమర్పించిన నివేదికలో సదరు భవనం పూర్తి ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) పరిధిలో లేదని పేర్కొన్నాయి. అయితే మ్యాపులను పరిశీలిస్తే ఆక్రమణ జరిగినట్లు కనిపిస్తోందని, గతంలో ఉన్న ఎఫ్‌టీఎల్ ఇప్పుడు ఎలా తగ్గిందని న్యాయమూర్తి ప్రశ్నించారు.

-2లో..




### ఆడపిల్లలకు 'అమ్మ'..

## ఆకతాయిలకు

# సింహాం..!

### మహిళా ఎస్సై సునంద.. మహా పవర్ ఫుల్



- తప్పు చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించని షీ టీం ఎస్సై సునంద
- పక్కదారి పడుతున్న యువతకు మాటల నైపుణ్యంతో కౌన్సిలింగ్
- మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా నిరంతర అవగాహన కార్యక్రమాలు

3

మహిళల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేస్తున్నారు మహబూబాబాద్ జిల్లా షీ టీం ఎస్సై సునంద. ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే, బాధిత మహిళలు, బాలికలకు భరోసాగా నిలుస్తున్నారు. యువతలో పెరుగుతున్న సోషల్ మీడియా దుర్వినియోగం, ఇతర చెడు వ్యసనాల ప్రభావాన్ని తగ్గించేందుకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారిలో సానుకూల మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మహిళా రక్షణ చట్టాలు, సైబర్ నేరాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంచుతున్నారు. మహిళలపై వేధింపులు, నేరాలకు పాల్పడిన వారిపై ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా చట్టపరంగా చర్యలు తీసుకుంటూ, బాధితులకు అండగా నిలుస్తున్న ఆమె సేవలు జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయి.

— వరంగల్ క్రైం బ్యూరో, ప్రభాత గమనం

# మై భారత్ పోర్టల్‌లో యువత నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- హన్మకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

మై భారత్ పోర్టల్‌లో హనుమకొండ జిల్లాకు నిర్దేశించిన యువత నమోదు లక్ష్యాన్ని అన్ని శాఖల సమన్వయంతో గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన మై భారత్ జిల్లా సలహా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో మై భారత్ జిల్లా యువజన అధికారి భూక్య సంజీవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 7,226 మంది యువత మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారని, ఆగస్టు 15, 2026 నాటికి మరో 8,554 మంది యువతను నమోదు చేయాల్సి ఉందని తెలిపారు. ఈ లక్ష్య సాధన కోసం జూలై 1 నుంచి ఆగస్టు 15 వరకు ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న యువతకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జాతీయ స్థాయి కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, నాయకత్వ వికాస శిక్షణలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, యువజన మార్పిడి కార్యక్రమాలు తదితర అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు, జిల్లా సలహా కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేసి అధిక సంఖ్యలో యువతను మై భారత్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. హనుమకొండ జిల్లాకు చెందిన యువత జాతీయ స్థాయి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవడంతో పాటు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. మై భారత్ కార్యక్రమం యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సేవాభావాన్ని పెంపొందించే ఉత్తమ వేదిక అని పేర్కొన్న కలెక్టర్, నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత డా. అకులపల్లి మధు, పింగళి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి, రెడ్‌క్రాస్ చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈ.వి. శ్రీనివాసరావు, ఎస్.ఏ. నయీమ్, ఎ. రాజ్‌కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి, వికాస్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వెల్దొండ సురేష్, మై భారత్ ఎం.టి.ఎస్. సి. సృజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వసంతాపూర్ లో జాగృతి కళాజాత

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో**

వరంగల్ నగర పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఆదేశాల మేరకు, జాగృతి పోలీస్ కళా బృందం గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని వసంతాపూర్ గ్రామంలో ప్రజలను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ విశ్వేశ్వర్ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి విక్రయిస్తున్నా లేదా వినియోగిస్తున్నా వెంటనే 8712584473 మొబైల్ నంబర్‌కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం జాగృతి పోలీస్ కళా బృందం సభ్యులు విద్య యొక్క ప్రాముఖ్యత, రోడ్డు భద్రత, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, డయల్-100 సేవలు, సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత, వృద్ధ తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవాల్సిన బాధ్యత వంటి అంశాలపై పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మూఢనమ్మకాలపై మ్యాజిక్ షో నిర్వహించి, సైబర్ నేరాలు మరియు బెట్టింగ్ యాప్‌ల వల్ల కలిగే నష్టాలపై నాటిక ప్రదర్శించారు. అలాగే 1930 నేషనల్ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనిల్ ఏఎస్ఐలు, పోలీసు అధికారులు, జాగృతి కళా బృందం ఇన్‌చార్జి ఏఎస్ఐ నాగమణి కళా బృందం సభ్యులు, హెడ్ కానిస్టేబుళ్లు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పీసీ పూల్ సింగ్, హోంగార్డులు శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి మరియు సుమారు 250 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






# కేసముద్రంలో ఇసుక గూడు పుఠానీ..?

- తెరవెనుక సాగుతోంది వ్యాపారమా? చీకటి సామ్రాజ్యమా..?
- మండల కేంద్రంలో నిత్యం చర్చనీయాంశంగా మారిన 'ఇసుక' దందా!
- కేవలం ఇసుక దోపిడీయేనా... లేక దానికి అదనంగా మరేదైనా నడుస్తోందా..?
- ప్రజల్లో వెల్లువెత్తుతున్న అంతుచిక్కని ప్రశ్నలు?
- గుసగుసల వెనుక అసలు నిజాలేమిటి?

**హైదరాబాద్ స్టేట్ బ్యూరో, జూలై 10(ప్రభాత గమనం):**

కేసముద్రం పరిసర ప్రాంతాల్లో ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకటే చర్చ... ఎవరి నోట విన్నా ఒకటే ప్రశ్న! అదే... "అక్కడ అడ్డూఅదుపూ లేకుండా సాగుతున్న ఇసుక దందా వెనుక అసలు కథ ఏంటి అని?"సాధారణంగా నదులు, వాగుల నుంచి ఇసుకను తరలించి అమ్ముకోవడం ఒకెత్తు అయితే, కేసముద్రంలో జరుగుతున్న వ్యవహారం దానికి పూర్తిగా భిన్నంగా ఉందనే అనుమానాలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇది కేవలం పగటిపూట సాగే సాధారణ వ్యాపారమా? లేక వ్యవస్థల కళ్లుగప్పి, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని నడిపిస్తున్న ఒక పెద్ద చీకటి సామ్రాజ్యమా? అనే ప్రశ్నలు ఇప్పుడు స్థానిక ప్రజల్లో దహనంలా వ్యాపిస్తోంది. అసలు ఆ ఇసుక దందాలో ఏం జరుగుతోంది? కేవలం ఇసుక మాత్రమే రవాణా అవుతోందా... లేక ఆ ఇసుక పొరల కింద మరేదైనా దాగి ఉందా?సాధారణంగా ఇసుక రవాణా అంటే అనుమతులు, రసీదులు, పరిమిత లోడింగ్ ఉండాలి. కానీ కేసముద్రం పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న తీరు చూస్తుంటే, ఇక్కడ చట్ట నిబంధనలు పూర్తిగా చాపచుట్టేసినట్లు కనిపిస్తోందని తెలుస్తుంది. అయితే, ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. కేవలం ఇసుక అమ్ముకుంటే వచ్చే లాభాల కంటే, ఇక్కడ జరుగుతున్న హడావుడి, రాత్రి వేళల్లో సాగుతున్న రహస్య కదలికలు చూస్తుంటే మేధావులకు సైతం బుర్ర తిరగడం ఖాయం అనే అనుమానాలు బహిర్గతం అవుతున్నాయి. స్థానికుల నుంచి వస్తున్న సమాచారం ప్రకారం... ఈ ఇసుక రవాణా ముసుగులో మరికొన్ని చట్టవిరుద్ధమైన పనులు కూడా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్నాయా అనే బలమైన అనుమానాలు సైతం ఉన్నాయి. ఇసుక లోడ్ల కింద ఏమైనా చీకటి వస్తువుల రవాణా జరుగుతోందా? అనే కోణంలో చర్చలు నడుస్తున్నాయి. పచ్చటి ప్రకృతిని గుల్ల చేస్తూ, భూగర్భ జలాలను హరిస్తూ సాగుతున్న ఈ వ్యవహారంలో... ఇసుకతో పాటు "ఇంకేదో" పెద్ద మొత్తంలోనే చేతులు మారుతోందనేది బహిరంగ రహస్యం."రాత్రి వేళల్లో లైట్లు ఆర్పివేసి వెళ్లే ఆ భారీ వాహనాల్లో ఏముంది? కేవలం ఇసుక కోసమే అంతటి రహస్య ఆపరేషన్లా? ఇదంతా చూస్తుంటే ఇది లీగల్ వ్యాపారం కాదు... పక్కా స్కెచ్‌తో నడుస్తున్న 'బ్లాక్ బిజినెస్' అనిపిస్తోందని ప్రజల నుంచి అనుమానాలు వస్తున్నాయి."ఇంత పెద్ద ఎత్తున, ఊరూ వాడా చర్చించుకునేలా ఈ దందా సాగుతుంటే, నిఘా పెట్టాల్సిన యంత్రాంగం ఏం చేస్తోంది? అనే ప్రశ్న ఫ్రంట్‌పేజీ హెడ్‌లైన్‌గా నిలుస్తోంది. ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నప్పటికీ, సంబంధిత శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటి?క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి వరకు అందుతున్న భారీ నజరానాల వల్లే అధికారులు కళ్లున్నా గుడ్డివారిలా నటిస్తున్నారా?ఈ చీకటి వ్యాపారం వెనుక అధికార పార్టీకి చెందిన మండల నాయకులు, కానీ నియోజకవర్గ స్థాయి లేదా అంతకంటే పెద్ద తలకాయల హస్తం ఉందా? వారి అండ చూసుకునే ఈ ముఠాలు ఇంతలా రెచ్చిపోతున్నాయా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం దొరకాల్సి ఉంది. వ్యాపారం అనే ముసుగు వేసుకున్న ఈ 'చీకటి సామ్రాజ్యం' స్థానిక ఆర్థిక వ్యవస్థను, శాంతిభద్రతలను సైతం శాసించే స్థాయికి చేరిందని సమాజం ఆందోళన చెందుతోంది.కేసముద్రం ఇసుక దందా అనేది కేవలం ఒక ప్రాంతీయ సమస్య కాదు, ఇది ఒక వ్యవస్థీకృత నేరంలా మారుతుంది. పగలు ఒకలా, రాత్రి ఒకలా రంగులు మార్చే ఈ చీకటి వ్యాపారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇసుక మాఫియా సామ్రాజ్యంలో అసలేం జరుగుతుందో నిగ్గుతేల్చాల్సింది ప్రభుత్వమే. ప్రజల గుసగుసల్లోని నిజమెంత? ఈ అంతుచిక్కని ప్రశ్నకు సమాధానం ఎప్పుడు దొరుకుతుంది? కేసముద్రం ఇసుక మాఫియా గుట్టు రట్టయ్యే రోజు ఎంతో దూరంలో లేదని, త్వరలోనే ఈ 'చీకటి వ్యాపారం' వెనుక ఉన్న అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రాక తప్పదని బాధితులు, స్థానికులు కోరుకుంటున్నారు.

**- నిఘా పెంచాలి**

కేసముద్రంలో రాత్రి వేళలో వచ్చే వాహనాలపై నిఘా పెంచాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి. రాత్రి 2 నుంచి 3 గంటల మధ్యలో వచ్చే వాహనాలను తనిఖీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ పెంచాలని మేధావులు అంటు న్నారు. వాహనాలకు సరైన పత్రాలు ఉన్నాయా ఉంటే ఆ వాహనంలో రవాణా అయ్యేది ఏంటీ అనేది పరిశీలన చేయాలి. ఇసుక వెనుక దాగి ఉన్న చీకటి దందా ఏంటిదో బయట పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్టు

- శాంతియుత నిరసనను అడ్డుకోవడం ప్రజాసామ్య విరుద్ధం
- మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు రేశ్వంత్, చరణ్ గౌడ్

**హైదరాబాద్ జులై 10(ప్రభాత గమనం):**

విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా మొయినాబాద్ మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా బంద్‌కు మద్దతుగా విద్యార్థులు, కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టిన ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్షుడు రేశ్వంత్, మండల కార్యదర్శి చరణ్ గౌడ్ పాటు పలువురు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు రేశ్వంత్, చరణ్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే



పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు మెరుగుపరచడం, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయడం, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు.శాంతియుతంగా చేపట్టిన ప్రజాస్వామ్య నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను అరెస్టు చేయడం సరైన చర్య కాదని వారు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తే పోలీసులతో అడ్డుకోవడం బాధాకరమన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నవీన్, వికాస్, కార్తిక్,సంపత్,నాని,సోనూ,శివ, అభిలాష్, అభి ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఒవైసీ విద్యాసంస్థల భవనంపై హైకోర్టు ఆగ్రహం

- భవనం ఎఫ్ టీఎల్ లో లేదన్న ప్రభుత్వ నివేదికపై అసంతృప్తి
- "తమకు నచ్చిన వారి నిర్మాణాలను కూల్చడంలేదా?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన న్యాయస్థానం
- స్టేటస్ కో ఉత్తర్వులు ఎత్తివేసిన హైకోర్టు

**హైదరాబాద్, జూలై 10 (ప్రభాత గమనం):**

హైదరాబాద్‌లోని సల్కం చెరువు పరిధిలో ఉన్న ఫాతిమా ఒవైసీ విద్యాసంస్థల భవనాలకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. రెవెన్యూ, నీటిపారుదల శాఖలు సమర్పించిన నివేదికలో సదరు భవనం పూర్తి ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) పరిధిలో లేదని పేర్కొన్నాయి. అయితే మ్యాపులను పరిశీలిస్తే ఆక్రమణ జరిగినట్లు కనిపిస్తోందని, గతంలో ఉన్న ఎఫ్‌టీఎల్ ఇప్పుడు ఎలా తగ్గిందని




న్యాయమూర్తి ప్రశ్నించారు. చెరువుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న హైడ్రా ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుందో వివరించాలని ఆదేశించారు. అలాగే, ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉన్న వారి నిర్మాణాలను కూల్చకుండా వదిలేస్తోందా అంటూ ప్రభుత్వాన్ని న్యాయస్థానం నిలదీసింది. మున్సిపల్ శాఖ, హెచ్ఎండీఏ నివేదికలు సమర్పించకపోవడంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే సందర్భంగా భవనాలపై గతంలో ఇచ్చిన స్టేటస్ కో ఉత్తర్వులను హైకోర్టు ఎత్తివేసింది.

# విద్యారంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వానికి పతనం తప్పదు

- హన్మకొండలో వామపక్ష విద్యార్థి సంఘాల ర్యాలీ, రాస్తారోకో
- జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**హన్మకొండ, జులై 10(ప్రభాత గమనం):**

తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ, విద్య రంగాభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదని వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించడం చేతగాక పోతే తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దె దిగాలని డిమాండ్ చేశారు. శుక్రవారం హన్మకొండ జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాలు నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పూర్తిగా విజయవంతం అయింది. జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో తరగతులు బహిష్కరించి బంద్ నిర్వహించగా,ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ పాటించాయి. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కాకతీయ యూనివర్సిటీ ఎస్.డి.ఎల్.సి.ఇ. జంక్షన్ నుండి వందలాది మంది విద్యార్థులతో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం విద్యార్థులతో భారీ ర్యాలీ తీసి,మర్కాజి స్కూల్ సెంటర్ లోని మెయిన్ రోడ్డు పై గంట సేపు రాస్తారోకో నిర్వహించగా పోలీసులు వచ్చి విద్యార్థి సంఘల నాయకులను అరెస్టు చేసి బలవంతంగా హన్మకొండ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల జిల్లా బాధ్యులు భాష బోయిన సంతోష్ , మంద శ్రీకాంత్, బి.నరసింహారావు, మాస్ సావిత్రి, మర్రి మహేష్, రోహిత్, వెంకటేష్ లు మాట్లాడుతూ...రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో విద్యారంగం పూర్తిగా భ్రష్టు పట్టిపోతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం విద్యారంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోని, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టాన్ని రూపొందించాలని, తక్షణమే పెండింగ్ లో ఉన్న 9వేల కోట్ల రూపాయల స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలన్నారు. ఇంటర్, డిగ్రీ కాలేజీలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు.ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బిసి, ఎస్ఎంఎస్ హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ విద్యార్థి లోకానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో అన్ని విద్యార్థి సంఘాలు సంఘటితమై పెద్ద ఎత్తున ఉద్యమించి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్,పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు వంగేటీ







మోహన్,ఎ.ఐ.ఎస్.బి జిల్లా నాయకులు మిస్బా, తాజుద్దీన్, సమీర్,పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు వంశీ, కార్తీక్, ఏ.ఐ.డి.ఎస్.ఓ. జిల్లా నాయకులు మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ మొరం రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

- మూడు టిప్పర్లు సీజ్.. ముగ్గురు డ్రైవర్లు అరెస్టు
- అక్రమ రవాణాపై కఠిన చర్యలు తప్పవు: ఇన్ స్పెక్టర్ ఎ. మహేందర్

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ (మొరం) రవాణా చేస్తున్న మూడు టిప్పర్లను హసన్‌పర్తి పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురు డ్రైవర్లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం, హసన్‌పర్తి మండలంలోని నల్లగట్టు వై జంక్షన్ వద్ద హెడ్ కానిస్టేబుల్ ఆర్. శంకరయ్య సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఎల్కతుర్తి నుంచి హనుమకొండ వైపు ఎలాంటి అనుమతులు లేకుండా గ్రావెల్ (మొరం)ను తరలిస్తున్న మూడు టిప్పర్లు గుర్తించారు. వెంటనే వాహనాలను నిలిపివేసి తనిఖీ చేయగా, అవసరమైన అనుమతి పత్రాలు లేకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. హసన్‌పర్తి పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ ఆదేశాల మేరకు సబ్ ఇన్‌స్పెక్టర్ పి. గోవర్ధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వాహనాల డ్రైవర్లు పి. రాజు, పి. శ్రీనివాస్, కె. కార్తీక్‌లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతులు లేకుండా ఖనిజ సంపదను అక్రమంగా తవ్వడం, రవాణా చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు.

# శోభన్ బాబు సతీమణి కన్నుమూత

**హైదరాబాద్ జులై 10(ప్రభాత గమనం):**



తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది దివంగత నటభూషణ్, హీరో శోభన్ బాబు సతీ మణి శాంత కుమారి, గురువారం రాత్రి కన్ను మూశారు. చెన్నైలో కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్న ఆమె.. కొన్నాళ్లుగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ చెన్నై లోని ఓ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని కుటుంబ వర్గాలు వెల్లడించాయి. శాంత కుమారి మరణవార్త తెలిసిన వెంటనే సినీ అభిమానులు, సినీ ప్రముఖులు, దిగ్భ్రాం తికి గురయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం శాంతకుమారి, అంత్య క్రియలు చెన్నైలో నిర్వహించ నున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 1958 మే 15న శోభన్ బాబు, శాంతకుమారి వివాహం జరిగింది. వీరికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. తెలుగు సినీ రంగంలో హీరోగా ఓ వెలుగు వెలిగారు శోభన్ బాబు. కుటుంబ కథా చిత్రాలు, ప్రేమ కథల తో రూపొందించిన చిత్రాలతో తెలుగు ప్రేక్ష కుల హృదయాలను గెలుచుకున్నారు. సౌత్ ఇండస్ట్రీలో కోట్లాది మంది అభిమానులను గెలుచుకున్నారు. చివరి శ్వాస వరకు హీరోగానే నటిస్తానని చెప్పిన శోభన్ బాబు పలు చిత్రాల అవకాశాలను సైతం వదులుకున్నారు.

# సర్ సవరణలో డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ

**మహబూబాబాద్, జులై 10(ప్రభాత గమనం):**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అన్నారు. శుక్రవారం న్యూ ఢిల్లీ నుండి కార్యదర్శి నవీన్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డోర్నకల్ మండలం తహసీల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని అన్నారు. ప్రతి ఎన్నికకు ముందు ఎన్నికల జాబితాను నవీకరించవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నుండి అర్హత కలిగిన ప్రతి భారత పౌరుడు, ఆయా నియోజకవర్గంలో సాధారణ నివాసితులు, చట్టపరంగా అనర్హులు కాని వారు ఓటరుగా నమోదు కావచ్చని తెలిపారు. ఇంటింటి సర్వేలు, బూత్ స్థాయి అధికారుల పని తీరు, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల 24 తేదీ నాటికి డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, దేశ వ్యాప్తంగా గతంలో కూడా పలు మార్లు ప్రత్యేక సవరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఏ ఒక్క అర్హులైన పౌరుడు ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలోకి చేరకుండా జిల్లా ఎన్నికల అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేసిన ఓటర్లందరినీ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందని, విచారణ లేకుండా ఏ ఓటరు పేరును జాబితా నుండి తొలగించకూడదని తెలిపారు. దరఖాస్తుదారులకు తగిన విచారణ ద్వారా వారి అర్హతను ధృవీకరించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత ఎవరైనా అసంతృప్తిగా ఉంటే జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేపట్టడం జరుగుతుందని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1 వేయి 200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ 99.6 శాతం, డిజిటైజేషన్ ప్రక్రియ 21.94 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన ఫారాలు ఈరోజు పంపిణీ పూర్తి చేసి డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వి.సి హాలు నుండి రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, తొర్రూరు ఆర్డిఒ గణేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు 'అమ్మ'.. ఆకతాయిలకు సింహాం..!

## మహిళా ఎస్సై సునంద.. మహా పవర్ ఫుల్



- తప్పు చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించని షీ టీం ఎస్సై సునంద
- కౌన్సిలింగ్‌తో యువతలో మార్పు తీసుకొస్తున్న పోలీసు అధికారిణి
- విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన.. మహిళలకు అండగా సేవలు

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

మహబూబాబాద్ జిల్లాలో షీ టీం ఎస్సై సునంద తనదైన శైలిలో విధులు నిర్వర్తిస్తూ, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు, మహిళల రక్షణకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఒకవైపు ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే, మరోవైపు ఆడపిల్లలకు కొండంత అండగా నిలుస్తూ ఆదర్శ పోలీసు అధికారిణిగా పేరు తెచ్చుకున్నారు.

**మాటల నైపుణ్యంతో యువతలో మార్పు..**

ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా, ఇతర చెడు వ్యసనాలకు బానిసై పక్కదారి పడుతున్న యువతను గుర్తించి, వారిని కేవలం శిక్షించడమే కాకుండా.. ఎస్సై సునంద తన అద్భుతమైన మాటల నైపుణ్యంతో కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ఎందరో యువకుల్లో ప్రవర్తనా మార్పు తీసుకువచ్చి, వారి భవిష్యత్తు నాశనం కాకుండా తిరిగి సరైన మార్గంలో నడిపిస్తూ ఉపాధి, ఉన్నత లక్ష్యాల వైపు దిశానిర్దేశం చేస్తున్నారు.

**పాఠశాలల్లో నిరంతర అవగాహన..**

విద్యార్థుల్లో చట్టాలపై, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఆమె 24 గంటలు అందుబాటులో ఉంటూ శ్రమిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలోని ప్రతి ఒక్క ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వేధింపులకు గురైతే ఎలా స్పందించాలి, షీ టీమ్స్‌ను ఎలా సంప్రదించాలనే అంశాలపై విద్యార్థినుల్లో ధైర్యాన్ని నింపుతున్నారు.

**తప్పు చేస్తే ఎంతటివారినైనా వదిలేదే లేదు..**

ఆడపిల్లలకు ఏ చిన్న అన్యాయం జరిగిందని తెలిసినా ఆమె తక్షణమే స్పందిస్తున్నారు. తప్పు చేసిన వాడు ఎంతటి రాజకీయ, ఆర్థిక రికార్డులు ఉన్న వ్యక్తి అయినా సరే వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేస్తున్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ఉపేక్షించకుండా కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన కేసులు నమోదు చేస్తున్నారు. బాధల్లో ఉన్న ఆడపిల్లలకి ఒక అమ్మ లాగా ఆదరిస్తూ, రక్షణ కల్పిస్తూ జిల్లా మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్న ఎస్సై సునంద గారి సేవలను జిల్లా ప్రజలు, ఉన్నతాధికారులు అభినందిస్తున్నారు.








# భార్యను హత్య చేసిన భర్త

- తెనాలి సమీప అలంకుదురులో ఘటన
- అక్రమ సంబంధం అనుమానంతోనే దారుణం
- హత్య అనంతరం పోలీస్ స్టేషన్ లో కత్తితో సహా లొంగిపోయిన నిందితుడు

**అమలాపురం/తెనాలి, జూలై 10 (ప్రభాత గమనం):**

గుంటూరు జిల్లా తెనాలి సమీపంలోని అలంకుదురు శ్రీనగర్ కాలనీలో శుక్రవారం దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యపై అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో భర్త కత్తితో దాడి చేసి హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం, మృతురాలు నూజండ్లకు చెందిన మన్నే సంధ్యారాణి కాగా, నిందితుడు తెనాలికి చెందిన నరేంద్రబాబు అలియాస్ నాని. వీరికి పదేళ్ల క్రితం వివాహం కాగా ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యపై కత్తితో దాడి చేసి హత్య చేసిన నిందితుడు, అనంతరం ఆమె జుట్టు కత్తిరించినట్లు సమాచారం. ఆ తర్వాత ఇంటికి బయట నుంచి గడియ పెట్టి నేరుగా తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కత్తితో సహా లొంగిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# సమగ్ర శిక్ష, పీఎం పోషణ్ అమలుపై సమీక్ష

- ప్రగతి పోర్టల్ లో వివరాల నమోదును వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశం

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

హనుమకొండ జిల్లాలో అమలవుతున్న సమగ్ర శిక్ష మరియు పీఎం పోషణ్ కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి ప్రగతి పోర్టల్‌లో నమోదు చేయాల్సిన వివరాలు, ఆర్థిక పురోగతి, కార్యక్రమాల అమలుపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు మహేష్, డాక్టర్ మన్మోహన్, సునీత, సుమ, రఘు చంద్రరావు, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా ప్రగతి పోర్టల్‌లో నమోదు చేయాల్సిన ఆర్థిక వివరాలు, కార్యక్రమాల అమలు స్థితి, నిధుల వినియోగం, లక్ష్యాల సాధన తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివిధ కార్యక్రమాల అమలులో ఎదురవుతున్న సమస్యలు, అడ్డంకులను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. రాబోయే రోజుల్లో కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, అన్ని వివరాలను ఎప్పటికప్పుడు ప్రగతి పోర్టల్‌లో నమోదు చేసి నవీకరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రగతి(ప్రో – ఆక్టివ్ గవర్నన్స్ అండ్ టైంలీ ఇంప్లిమెంటేషన్) వేదిక ప్రాధాన్యాన్ని వివరించారు. 2015 మార్చి 25న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ డిజిటల్ గవర్నెన్స్ వేదిక ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం పెంపొందించడం, ప్రజా ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడం, కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలును పర్యవేక్షించడం, ప్రభుత్వ పథకాల పురోగతిని నిరంతరం సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. అలాగే సమాచార సాంకేతికత (ఐసీటి), డిజిటల్ డేటా మేనేజ్‌మెంట్, జియో–స్పేషియల్ టెక్నాలజీ, రియల్‌టైమ్ ప్రెజెంటేషన్, వీడియో కాన్ఫరెన్సింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రగతి వేదిక ద్వారా అభివృద్ధి కార్యక్రమాల అమలును వేగవంతం చేయడంతో పాటు జాప్యాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపడుతోందని సమావేశంలో వెల్లడించారు. జిల్లాలో సమగ్ర శిక్ష, పీఎం పోషణ్ కార్యక్రమాల అమలులో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.



# సర్ డిజిటలైజేషన్ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరీష్

**డోర్నకల్, జూలై 10(ప్రభాత గమనం):**

డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ(ఎస్ఐఆర్) డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిజిటలైజేషన్ నిర్వహిస్తున్న సిబ్బందితో జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి, ఫారాల స్వీకరణ శాతం, డేటా నమోదు పురోగతి, ఎదురవుతున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని, కార్యాలయానికి వచ్చే ప్రతి ఓటరుకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. ఆన్లైన్ డిజిటలైజేషన్, డేటా నమోదు తదితర అంశాలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా బాధ్యతాయుతంగా, నిర్వహించాలని అధికారులకు సూచించారు. గ్రామంలోని ఓటర్ల జాబితా ప్రకారం ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని, పంపిణీ చేసిన ఫారాలను నిర్ణీత గడువులోగా తిరిగి సేకరించి వాటిలో పొందుపరిచిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం డిజిటలైజేషన్ చేయాలని ఆదేశించారు. ఓటర్లు సమర్పించిన ప్రతి ఫారంలోని వివరాలు అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, పేర్లు, చిరునామాలు, వయస్సు, కుటుంబ వివరాలు, గుర్తింపు పత్రాలకు సంబంధించిన సమాచారం వంటి అంశాల్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కచ్చితత్వంతో పని చేయాలని సూచించారు. ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, అవసరమైన ఆధారాలను ధృవీకరించిన తరువాతే ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఓటరుకు సంబంధించిన డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టం చేసిన కలెక్టర్, ఎవరు ఈప్రక్రియకు దూరం కాకుండా గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించాలని, వృద్ధులు, దివ్యాంగులకు, నిరుపేదలు, దూర ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ప్రత్యేక సహకారం అందించి వారి ఫారాలను సకాలంలో స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో నాణ్యతతో పాటు వేగం కూడా ముఖ్యమని, ప్రతిరోజూ పనుల పురోగతిని సమీక్షిస్తూ పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని చెప్పారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపు లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. ఇట్టి తనిఖీ లో కలెక్టర్ వెంట డోర్నకల్ ఎమ్మార్వో రాఘవ రెడ్డి, ఎం.పి.డి.ఓ వీరాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి , బి.ఎల్.ఓ లు గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వేగం కన్నా ప్రాణం ముఖ్యం

- జవహర్ నగర్ టోల్ ప్లాజా వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం
- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డీఎస్పీ రవీందర్ సూచన

**వరంగల్ క్రైమ్ బ్యూరో, జూలై 10 (ప్రభాత గమనం):**

తెలంగాణ డీజీపీ ఆదేశాలు, ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పర్యవేక్షణలో వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జవహర్‌నగర్ టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం "అరైవ్ అలైవ్ – రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్ పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో డ్రైవర్‌తో పాటు ప్రయాణికులు కూడా సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం, మొబైల్ ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించరాదని, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను పోలీసులు శాలువాలతో సన్మానించి అభినందించారు. "వేగం కాదు... ప్రాణమే ముఖ్యం – సురక్షితంగా వెళ్లండి, సురక్షితంగా చేరుకోండి" అనే సందేశాన్ని ప్రజలకు అందించారు.





# కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

- సబ్సిడీలో ఎరువులు, విత్తనాలు అందించాలి
- పథకాలను వర్తింపజేసి ఆదుకోవాలి
- డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

ఎన్ని ప్రభుత్వాలు మారినా కౌలు రైతుల సమస్యలను పట్టించుకున్న పాపనపోలేదని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ వాపోయారు. శుక్రవారం డిబిఎఫ్ జిల్లా కమిటీ ఆద్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయ్ కి కౌలు రైతుల సమస్య లను పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ గ్రామాలలో కౌలు రైతులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటూన్నారని,వ్యవసాయ సీజన్‌లో రైతులకు ఎరువులు (యూరియా),విత్తనాలు సబ్సిడీలో దొరకక, పండించిన పంటలను సిసిఐ కొనుగోలు చేయక ప్రైవేట్ మధ్య దళారులకు పంటలను అమ్మడం మూలంగా కౌలు రైతులు గిట్టుబాటు ధరను కొల్పోతున్నారన్నారు. కౌలు రైతులు పండించిన పంటలను నేరుగా సిసిఐ మార్క్ ఫేడ్ వారు కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలన్నారు. కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శి మాదాసి సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు చుంచు నరేష్,మేకల అనిత, ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, యం.రాజు,అబ్రహాం, కిరణ్ కౌలు రైతులు పెద్ద రాజు,సాంబయ్య, స్వామి, అయిలయ్య, సుధాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.




# పీహెచ్సీల్లో సిబ్బందికి శిక్షణ

**మహబూబాబాద్, జూలై10(ప్రభాత గమనం):**

శుక్రవారం పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఎన్జీవో అర్మాన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అధ్యక్షతన "ప్రమాదకర లక్షణాలు గల గర్భిణీ స్త్రీని గుర్తించుటపై" శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని నెల్లికుదురు, దంతాలపల్లి, బయ్యారం, గంధంపల్లి, గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గల ఏఎన్ఎంలకు గర్భిణీ స్త్రీ ప్రమాదకర లక్షణాలపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ మాట్లాడుతూ..అర్హులైన దంపతులలో గర్భిణీ స్త్రీలను మూడు నెలల లోనే నమోదు చేయడం, 35 సంవత్సరాలు పైబడిన స్త్రీలు, కవల పిల్లల గర్భం ఉన్నట్లయితే, తరచుగా గర్భ స్రావాలు, గర్భధారణలో రక్తస్రావము, బిడ్డ ఎదుగుదల సరిగా లేకపోవడం, గర్భిణీ స్త్రీ దీర్ఘకాల వ్యాధులతో, గర్భిణీ స్త్రీ బరువు అధికంగా ఉన్న మరియు తక్కువగా ఉన్న వారిని గుర్తించాలని తెలిపారు.మొదటి మూడు నెలల గర్భిణీ స్త్రీ మెడికల్ ఆఫీసర్ ద్వారా స్క్రీనింగ్ (పరీక్ష )చేయించి, రక్త పోటు, మూత్ర పరీక్ష, డయాబెటిస్ తెలుసుకోవడానికి రక్త పరీక్ష, అల్ట్రాసౌండ్ పరీక్షలు, బిడ్డ గుండె చప్పుడు ఎదుగుదల పరిశీలించడం ద్వారా గుర్తించి పై లక్షణాల్లో ఉన్న యెడల ప్రభుత్వ జనరల్ హాస్పటల్ కు రిఫర్ చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఏఎన్ఎం లకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా మాతా శిశు సంరక్షణ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విరాజిత, హెచ్ ఈ ఓ లోక్య, ఎన్జీవో ఆర్గనైజర్ మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# బాధితులకు భరోసా కల్పించడమే లక్ష్యం

- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- పాఠశాల స్థాయిలోనే పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలి
- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

బాధితులకు సత్వర న్యాయం, రక్షణ, పునరావాసం కల్పించడంలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో అన్ని శాఖల అధికారులు, వివిధ ప్రభుత్వ విభాగాల ప్రతినిధులతో కలిసి నిర్వహించిన భరోసా సమన్వయ సమావేశంలో పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ డా. శబరీష్, మాట్లాడుతూ, బాధితులకు న్యాయ, వైద్య, మానసిక పరామర్శ, రక్షణ సేవలు అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లను అధికారులను అడిగి తెలుసుకుని, సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పిల్లలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాల నివారణకు పాఠశాల స్థాయిలోనే పోక్సో చట్టంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి తమ హక్కులు, రక్షణ చట్టాలు, గుడ్ టచ్–బ్యాడ్ టచ్ వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. భరోసా కేంద్రానికి వచ్చే ప్రతి బాధితుడికి ప్రభుత్వం అండగా ఉందనే విశ్వాసం కలిగేలా అన్ని శాఖలు పరస్పర సహకారంతో పని చేయాలని, మహిళలు, చిన్నారుల భద్రత, సంక్షేమం విషయంలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసినప్పుడే బాధితులకు నిజమైన న్యాయం అందుతుందని,ప్రతి శాఖ ఒకరికొకరు సహకరిస్తూ ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు . అలాగే సమాజంలో శాశ్వత మార్పు కోసం పాఠశాల స్థాయిలోనే పిల్లలకు పోక్సో చట్టాలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరం" అని పేర్కొన్నారు.



ఈ సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి , డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్య నారాయణ మూర్తి , జిల్లా మెడికల్ సూపరింటెండెంట్ గవర్నమెంట్ హాస్పిటల్ డా.శ్రీనివాస్ , బాల రక్షక్ భవన్ కోఆర్డినేటర్ చైతన్య , డి.ఎల్.ఎస్.ఏ అడ్వకేట్ రాజ్ కృష్ణ, భరోసా కేంద్రం, సఖీ కేంద్రం, షీ – టీమ్స్ అధికారులు పాల్గొన్నారు.

# నాగారంలో ఉచిత వైద్య శిబిరం

- 120 మందికి పరీక్షలు, మందులు అందజేత

**నెక్కొండ, జులై 10(ప్రభాత గమనం):**

మండలంలోని నాగారం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్, బీపీ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ యర్నం శ్రీరాములు జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 120 మంది గ్రామస్థులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా లయన్ యర్నం శ్రీరాములు మాట్లాడుతూ.. ఇలాంటి ఆరోగ్య శిబిరాల ద్వారా కొత్తగా షుగర్, బీపీ వంటి వ్యాధులతో బాధపడుతున్న పలువురిని గుర్తించే అవకాశం ఉంటుందని, ప్రజలు ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేయకుండా తరచూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చార్టర్




ప్రెసిడెంట్ డాక్టర్ కె. చంద్రశేఖర్, ట్రెజరర్ లయన్ మదిపెద్ది వెంకటేష్, బెజ్జం ప్రేమ్ కుమార్, చింత కరుణాకర్, నాగారం గ్రామ సర్పంచ్ నాంపల్లి విజయ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఓటరు ప్రజాస్వామ్య కాపలాదారుడే..

- అదనపు కలెక్టర్ అనిల్ కుమార్
- ఆరోగ్య మిత్ర ఆధ్వర్యంలో సర్ పై జిల్లా వ్యాప్త అవగాహన

**మహబూబాబాద్, జులై 10(ప్రభాత గమనం):**

ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఓటరు కాపలాదారుడేనని, ఓటు వేయడం ప్రతి పౌరుడి హక్కు అని, అందుకై ఓటర్ లిస్టులో పేరు సరిగా ఉండటం చాలా ముఖ్యమని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ అన్నారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) పై అవగాహన కార్యక్రమాన్ని కలెక్టరేట్లో సంస్థ రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ పై డా..పరికిపండ్ల అశోక్ సామాన్య పౌరునికి అర్థమయ్యే రీతిలో ఎన్యుమరేషన్ ఫారం వివరాలను అప్డేట్ చేయడాన్ని సవివరంగా తెలియజేశారన్నారు. డా. అశోక్ మాట్లాడుతూ..పట్టణాలలోని స్లమ్ ఏరియాలలో మరియు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సర్ అప్డేట్ పై అవగాహన కల్పించి ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రజల సహకారంతో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు గుట్టయ్య , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లతో పేదింటి కలలు సాకారం

- మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

**కేసముద్రం, జులై 10(ప్రభాత గమనం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ప్రకటించిన విధంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, వాటి నిర్మాణంతో పేదింటి కలలు సాకారం అవుతున్నాయని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం కేసముద్రం మండలం కల్వల గ్రామంలో ఆరెపు కలమ్మ, యాకయ్య దంపతులచే నిర్మించబడిన ఇందిరమ్మ గృహ ప్రవేశంలో మార్కెట్ చైర్మన్, గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్రయ్య, ఉప సర్పంచ్ పెదగాని రవి, జిల్లా రవాణా సంస్థ సభ్యులు రావుల మురళి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరెపు కలమ్మ, యాకయ్య దంపతులను మార్కెట్ చైర్మన్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, నిర్మాణంలో సహకరించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఆరెపు కలమ్మ, యాకయ్య దంపతులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంట రామ్మోహన్ రెడ్డి, గంట బాలకృష్ణ రెడ్డి, గండి శ్రీదేవి శ్రీనివాస్, జల్లే లచ్చయ్య, కాంగ్రెస్ మండల యూత్ నాయకుడు భూక్య రాంచంద్రు నాయక్, వీరస్వామి పాల్గొన్నారు.

# విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యం

- వామపక్షాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

**నెక్కొండ జులై 10(ప్రభాత గమనం):**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు శుక్రవారం నెక్కొండ మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల మూసివేత విజయవంతమైంది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు బానోత్ వినోద్ కుమార్, జన్ను రమేష్, కొమ్ముక రవి మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం విడ్డూరమన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, విశ్వవిద్యాలయాలలో మౌలిక వసతులు కల్పించాలని, గురుకులాలు, వసతి గృహాలకు సొంత భవనాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియం త్రణ చట్టాన్ని తేవాలని, కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించాలని, నిలిచిన విద్యా రుసుముల బకాయిలను వెం టనే విడుదల చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న మండల, జిల్లా విద్యాధికారుల పోస్టులను భర్తీ చేయకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల నాయకులు అతిరం, అంజి, చరణ్, వేముల శ్రీకాంత్ పాల్గొన్నారు.





# వెంకటాపురంలో భూముల రీ-సర్వే షురూ

- హాజరైన జిల్లా సర్వే అధికారి, మండల రెవెన్యూ అధికారి

**నెక్కొండ, జులై 10(ప్రభాత గమనం):**

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శుక్రవారం భూములకు సంబంధించిన పునఃసమీక్షా కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా భూ రికార్డుల సర్వే ప్రధాన అధికారి,తాసిల్దార్ రాజ్ కుమార్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత అఖిల్, గ్రామ ఉపసర్పంచ్ మల్లంకొండయ్య, మాజీ సర్పంచ్ వంగల బాబు, సభ్యులు కదిరే వీరన్న, మధు, వెంకన్న, మల్లయ్య, సుంకరి ప్రసాద్, బుక్యవాల్య, శ్రీహరి, బోల సాంబయ్య తదితర గ్రామ పెద్దలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా భూ రికార్డుల సర్వే ప్రధాన అధికారి కొలతల ప్రక్రియను ఉద్దేశించి ప్రజలతో మాట్లాడుతూ.. భూముల పునఃసమీక్ష అనేది కేవలం ప్రభుత్వానికి సంబంధించిన పట్టింపు కాదు, ఇది రైతులందరి భూ హక్కులను రక్షించే ఒక గొప్ప ప్రయత్నమని పేర్కొన్నారు. రైతులందరూ తమ భూముల పాత హద్దులను ముందే గుర్తు చేసుకుని, క్షేత్రస్థాయిలో కొలతలు వేసే సిబ్బందికి చూపిస్తూ పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. మరి ఈ కొలతల వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరిస్తూ.. భవిష్యత్తులో తరతరాల వరకు భూములకు సంబంధించి ఎలాంటి గట్టు గొడవలు, వివాదాలు, చిక్కులు రాకుండా పక్కాగా రికార్డులను భద్రపరుస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పునఃసమీక్షా కార్యక్రమం ద్వారా గ్రామంలోని భూ సమస్యలన్నీ శాశ్వతంగా తొలగిపోతాయని, అధికారులకు గ్రామస్తుల తరపున పూర్తి సహకారం అందిస్తామని సర్పంచ్, గ్రామ ప్రముఖులు స్పష్టం చేశారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**కేసముద్రం, జులై 10(ప్రభాత గమనం):**

విద్యారంగ నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని, 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా తగ్గిస్తే ప్రభుత్వంపై ఉద్యమం తప్పదని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ అన్నారు. శుక్రవారం కేసముద్రం మండలంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, పాలిటెక్నిక్ కళాశాల, జూనియర్ కళాశాల, కల్వల టీఎస్ మోడల్, హై స్కూల్ పాఠశాలలను తరగతులు బహిష్కరించి బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు నేటికీ విద్యా శాఖ మంత్రిని కేటాయించకపోవడం అనేది చాలా బాధాకరమని, ఈ దేశానికి రేపటి భావి భారత పౌరులు విద్యార్థులే కాబట్టి వాళ్లకి కావాల్సినటువంటి మౌలిక సదుపాయాల్ని కల్పించాలన్న వారి సమస్యల పరిష్కారం కావాలన్నా విద్యాశాఖ మంత్రి అనే వాళ్ళు ఉండాలి కానీ మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి దగ్గరనే విద్యాశాఖను పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు పడుతున్న సమస్యలను పరిష్కరించకపోవడం చాలా విచారకరమని అన్నారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో విద్యారంగ సమస్యలు "ఎక్కడ వేసినా గొంగడి




అక్కడే" అన్న చందంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా చేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపించారు. నేడు రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, అదేవిధంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఎంఈఓ, డీఈవో, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదని అన్నారు. అదేవిదంగా ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలను వెంటనే చెల్లిస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంపై అంతర్యం ఏమిటనే ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి ఎనిమిది వేల కోట్ల పైగా స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ విద్య విద్యార్థులకు తల్లిదండ్రులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని వారు అన్నారు. అదేవిధంగా 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా చేసే ఆలోచనలు విరమించుకోవాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను అరికట్టాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దుచేసి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నుండి తీర్మానం పంపాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచి, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు భూశెట్టి పవన్ కళ్యాణ్, సింగిని రణధీర్, రంజిత్, జి. నవీన్, ఎస్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by PANDULA RAVICHANDER at .H NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABD, TELANGANA, 506101, Editor. P. Ravichander. email:www.prabhatagamanam.com * RNI NO.TELTEL/2022/83842* CELL : 7780470374